# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
# కమీషనర్ పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి వారి కార్యాలయం

సర్క్యులర్ నెం: 1765832/CPR&RD/SWM/2026. తేదీ:10-07-2026

**విషయం:** CPR&RD – SWM – ఘన వ్యర్ధాల నిర్వహణ నియమావళి 2026 - క్షేత్ర స్థాయి అమలు కొరకు – తగిన సూచనలు జారీ – గురించి.

**సూచనలు:**
1. ఈ కార్యాలయపు సర్క్యులర్ నెం: 1765832/CPR&RD/SWM/2025/ తేదీ:23.03.2025
2. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి మెమో 3033427/RWS. I/2025, Dt:15.12.2025
3. ఘన వ్యర్ధాల నిర్వహణ నియమావళి 2026

***

రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలలో ఘన వ్యర్ధాల నిర్వహణ కొరకు పై సూచికల ద్వారా జారీ చేయబడిన నియమాలు, మార్గదర్శకాలకు కొనసాగింపుగా మరియు అనుబందముగా ఈ క్రింది సూచనలు జారీ చేయడమైనది.

1. **ప్రతి కుటుంబము చెత్తను 4 రకాలుగా విభజించవలెను (ఘన వ్యర్ధాల నిర్వహణ నియమావళి 2026 నియమం 5(b) ప్రకారము). గ్రామములో పనిచేస్తున్న సంస్థలకు కూడా ఈ నియమాలు వర్తిస్తాయి**
   a. **తడి చెత్త:** వర్మీకంపోస్ట్ తయారు చేయుటకు (కుళ్ళిపోయి ఎరువుగా మారే స్వభావము గల) అనువైన సేంద్రీయ పదార్ధాలు. దీనిని ఒక డబ్బా(Bin) లో వేయవలెను.
   b. **పొడి చెత్త:** స్వచ్ఛ రథానికి అమ్మగలిగిన 29 రకాల వ్యర్ధాలు. దీనిని ఒక సంచి (Bag) లో వేయవలెను.
   c. **సానిటరీ వ్యర్ధాలు:** ఋతు చక్ర నాప్కిన్స్, డైపర్స్ మరియు సంబంధిత వ్యర్ధాలు.
   d. **ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన వ్యర్ధాలు:** స్వచ్ఛ రథానికి అమ్ముటకు వీలుకాని **వస్తువులు** (పెయింటు డబ్బాలు, వాడేసిన / మిగిలిన మందులు, మందుల డబ్బాలు, బల్బ్ లు మొదలైనవి) మాత్రమే.
2. **నాలుగు రకాలుగా విభజించిన చెత్తను సక్రమమైన పద్దతిలో నిర్వహించుట కొరకు ప్రతి కుటుంబము ఈ క్రింద తెలిపిన విదానము పాటించాలి.**

| | |
|---|---|
| తడి చెత్త | డబ్బా (Bin) లో ఉంచిన తడి చెత్తను ఏరోజుకు ఆరోజు హరిత రాయబారికి ఇవ్వవలెను. |
| పొడి చెత్త | సంచి (Bag) లో నిల్వ ఉంచిన పొడి చెత్తను హరిత రాయబారికి ఇవ్వకూడదు. 15 రోజులకు ఒకసారి ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ రథానికి మాత్రమే అందజేసి తద్వారా వచ్చిన ఆదాయంతో నిత్యావసర వస్తువులను సంపాదించుకోవాలి. |
| సానిటరీ వ్యర్ధాలు | వీటిని ఒక పేపర్ లో చుట్టి హరిత రాయబారికి ఎప్పటికప్పుడు ఇవ్వవలెను. |
| ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన వ్యర్ధాలు | వీటిని హరిత రాయబారికి ఎప్పటికప్పుడు ఇవ్వవలెను. |

**ముఖ్య గమనిక: బయో మెడికల్, హాస్పిటల్ వ్యర్ధాలను సంబంధిత సంస్థలు / ఆసుపత్రులు నిర్దేశిత ప్రామాణికాల మేరకు నిర్వహించాలి. గ్రామ పంచాయతీ ఇట్టి వ్యర్ధాలను సేకరించకూడదు.**

**ఈ విధానం పాటించడం వలన కుటుంబాల నుండి ఎటువంటి చెత్త బయటకి వచ్చి రోడ్లు మరియు డ్రైయిన్ల లో పడే అవకాశం ఉండదు.**

3. **BIN (డబ్బా) – BAG (సంచి) విధానం:**

PDO తన పరిదిలోని హరిత రాయబారులు, CRPలకు 2 రోజుల శిక్షణ ఇచ్చి తద్వారా అన్ని కుటుంబాలలో తడి చెత్తకు Bin, పొడి చెత్తకు Bag విధానాన్ని అమలు చేయాలి. ఇందుకోసం PDO ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఒక నిర్దిష్ట విధానంలో 45 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి, ప్రవర్తనా మార్పు (Behavioral Change) సాధించవలెను.

| Days | పంచాయతీ అభివృద్ధి అధికారి చేయవలసిన పనులు |
|---|---|
| 1, 2 రోజులు | Community Resource Person (CRP) మరియు హరిత రాయబారులతో కలసి 10 కుటుంబాలలో Bin– Bag విధానాన్ని ఏర్పాటు చేయించవలెను. (ఇందుకు గాను ఆ కుటుంబంలో అందుబాటులో ఉండే వస్తువులనే ఉపయోగించాలి) |
| 3 నుండి 15 రోజులు | CRP, హరిత రాయబారులు టీములుగా ఏర్పడి గ్రామ పంచాయతీలోని అన్ని ఆవాస గ్రామాలలోని అన్ని కుటుంబాలతో bin – bag ఏర్పాటు చేయించి, వాటి వినియోగంపై కుటుంబసభ్యులకు పూర్తి అవగాహన కల్పించి, అమలు చేయించాలి. |
| 16 నుండి 35 రోజులు | చెత్త విభజన సక్రమంగా చేస్తున్న కుటుంబాలను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ, సరిగా చేయని కుటుంబాలకు పలుమార్లు గుర్తుచేస్తూ, అన్ని కుటుంబాలలో Bin – Bag విధానం ద్వారా మార్పు సాధించవలెను. |
| 36 నుండి 40 రోజులు | సరిగా సహకరించని కుటుంబాలకు పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలెను |
| 41 నుండి 45 రోజులు | • గ్రామ పంచాయతీ పరిధిలో వర్మీ కంపోస్ట్ అమ్మకం చేపట్టవలెను.<br>• నియమాలను ఉల్లంఘిస్తున్న కుటుంబాలు / సంస్థలపై చట్టంలోని సెక్షన్ 84, 94, 127 ప్రకారం చర్యలు తీసుకొనవలెను. |

4. తడి చెత్త నుండి వర్మీకంపోస్ట్ తయారు చేయుటకు సూచిక 1 లో వివరించిన రెండు అంచెల కంపోస్టింగ్ విధానాన్ని ప్రతి హరిత రాయబారి మరియు PDO తప్పనిసరిగా పాటించాలి.

A. ప్రతి రోజు హరిత రాయబారి సేకరించవలసిన తడి చెత్త పరిమాణం:

- ప్రతి హరిత రాయబారికి 250 కుటుంబాలు కేటాయించాలి (సంస్థలు, షాపులు కలిపి).
- రోజుకు సగటున 100 కేజీల చెత్తను ప్రతి హరిత రాయబారి సేకరించాలి (కుటుంబాల నుండి 25- 30 కేజీలు, సంస్థలు, షాపులు నుండి 10-15 కేజీలు మరియు పశువుల పేడ 60 కేజీలు).
- పశువులు కలిగిన రైతులను గుర్తించి రోడ్ మార్జిన్లలో వారు నిల్వ చేసుకుంటున్న పేడను గ్రామ పంచాయతీకి ఇచ్చు విధంగా ఒప్పందం చేసుకోవాలి. అవసరమైనచో తమ సొంత స్థలాలలో వేసుకున్న పశువుల పేడను కూడా రైతులతో ఒప్పందం ద్వారా సేకరించవచ్చును. ఒప్పందం ద్వారా సేకరించిన పశువుల పేడను ఉపయోగించి గ్రామ పంచాయతీ తయారు చేసిన వర్మీ కంపోస్ట్ లో సగభాగం రైతుకు, మిగతా సగభాగం గ్రామ పంచాయతీకి చెందవలెను.
- ఈ విధానంలో ప్రతి హరిత రాయబారి నెలకు 3 టన్నులు (100 కేజీలు * 30 రోజులు=3000 కేజీలు) సేకరించవలెను. అందుకు వీలుగా ప్రతి హరితరాయబారికి నెలకు ఒక NADEP తొట్టె చొప్పున (3 టన్నుల పరిమాణం గల) మొత్తం 3 NADEP తోట్టెలను కేటాయించాలి. తద్వారా ప్రతి నెల నిరాటంకంగా తడి చెత్త సేకరణ ప్రక్రియను చేపట్టి, కంపోస్ట్ తయారికి వీలుకలుగును. అంతేకాకుండా, ప్రతి హరిత రాయబారికి రెండు వర్మి కంపోస్ట్ తొట్టెలను కేటాయించాలి. దీనివల్ల హరిత రాయబారులు తమ వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించగలరు.
- ప్రతి హరిత రాయబారి నెలకు 3 టన్నుల తడి చెత్తను సేకరించి, 4 నెలల ప్రాసెసింగ్ చేసిన అనంతరం ఒక

టన్ను వర్మీ కంపోస్ట్ తయారు అవుతుంది. ఇందులో రైతుకు ఇవ్వవలసిన భాగాన్ని మినహాయించగా, సుమారు 700 కిలోల వర్మీ కంపోస్ట్ గ్రామపంచాయతీకి మిగులుతుంది. దీని విలువ సుమారు 7,000 రూపాయలు.

B. **హరిత రాయబారులకు తగిన ప్రోత్సాహకం** అందించుటకు మరియు గ్రామపంచాయతీ తన వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు ఈ క్రింది విధానాన్ని పాటించాలి. ప్రతి హరిత రాయబారి ద్వారా గ్రామ పంచాయతీ వాటాగా మిగిలిన 700 కిలోల వర్మీ కంపోస్ట్ విక్రయం ద్వారా లభించిన సుమారు రూ.7,000ను గ్రామపంచాయతీ నిధికి స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా PDO వెంటనే జమ చేయాలి. అనంతరం హరిత రాయబారికి క్రింది విధంగా ప్రోత్సాహకం అందించాలి.

- జూలై, 2026 నుండి డిసెంబర్, 2026 వరకు (**హరిత రాయబారితో ఆదాయ భాగస్వామ్య విధానం**): వర్మీకంపోస్ట్ ఉత్పత్తి పరిమాణంతో సంబంధం లేకుండా, దాని విక్రయం ద్వారా వచ్చిన ఆదాయంలో 75% సంబంధిత హరిత రాయబారికి ప్రోత్సాహకంగా (Incentive) ఇవ్వవచ్చును. 25% గ్రామ పంచాయతీకి చెందుతుంది.
- 01 జనవరి, 2027 నుండి హరిత రాయబారి/గ్రీన్ అంబాసిడర్ తయారు చేసిన వర్మీకంపోస్ట్ పరిమాణం ఆధారంగా ఆదాయ భాగస్వామ్యం ఈ విధంగా ఉంటుంది:

| **ఒక్కో హరిత రాయబారి నెలకు ఉత్పత్తి చేసిన మొత్తం వర్మీకంపోస్ట్ పరిమాణం (రైతు వాటాతో కలిపి)** | **హరిత రాయబారికి ప్రోత్సాహకం (గ్రామ పంచాయతీ వాటాగా మిగిలిన వర్మీ కంపోస్ట్ లో మాత్రమే వాటా ఇవ్వవలెను)** |
|---|---|
| 499 కిలోల వరకు | ప్రోత్సాహకం లేదు |
| 500 – 599 కిలోలు | 50% |
| 600 – 799 కిలోలు | 60% |
| 800 – 1000 కిలోలు | 70% |
| 1000 కిలోల కంటే ఎక్కువ | 75% |

**ముఖ్య నిబంధనలు: 1. కనీసం 200 – 250 కుటుంబాల నుండి ప్రతిరోజూ చెత్త సేకరించి, ప్రాసెస్ చేసిన హరిత రాయబారికి మాత్రమే ప్రోత్సాహకం ఇవ్వవలెను.**

**2. స్వయం సహాయక సంఘాలతో కలిసి వర్మీ కంపోస్ట్ తయారు చేసే గ్రామ పంచాయతీలలో కూడా ఈ ప్రోత్సాహకము సంబంధిత SHG/VO లకు కూడా వర్తింపు చేయాలి.**

5. **గ్రామ పంచాయతీల గ్రేడింగ్ మరియు పంచాయతీ అభివృద్ధి అధికారుల గ్రేడింగ్:**
2026 – 27 సంవత్సరం నుండి ప్రతి గ్రామ పంచాయతీ పనితీరును మదింపు చేసి గ్రేడింగ్ ఇచ్చుటకు "**వర్మీ కంపోస్ట్ తయారీ లక్ష్య సాధన**" అతి ముఖ్యమైన అంశంగా పరిగణింపబడును.
**వర్మీ కంపోస్ట్ తయారీ లక్ష్యం:** ప్రతి 1000 జనాభాకు ప్రతి నెలా ఒక టన్ను వర్మీ కంపోస్ట్ తయారు చేయుట ముఖ్యమైన లక్ష్యం. దీని ఆధారంగా గ్రామ పంచాయతీలను మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులను ఈ క్రింది విధంగా గ్రేడింగ్ చేయబడును:

| వర్మీ కంపోస్ట్ లక్ష్యసాధన శాతం | గ్రామ పంచాయతీకి మరియు PDO కు లభించే గ్రేడ్ |
|---|---|
| 100 %, అంతకన్నా ఎక్కువ | A+ |
| 75 – 99 శాతం | A |
| 60 – 74 శాతం | B |
| 50 – 59 శాతం | C |
| 49 శాతం, అంతకన్నా తక్కువ | D |

6. **స్వచ్ఛ రథం:**

**స్వచ్ఛ రథం పనితీరును** మరింత మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అందుకోసం క్రింది సూచనలను తప్పనిసరిగా పాటించాలి.

- **స్వచ్ఛ రథం** నెలవారీ గ్రామ పర్యటన షెడ్యూల్‌ను తప్పనిసరిగా అమలు చేయాలి. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన గ్రామ పర్యటన నివేదిక (Online Report) మాత్రమే ప్రామాణికంగా పరిగణించబడుతుంది.
- స్వచ్ఛ రథం ప్రతి బజారులోని ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఆగి, పొడి వ్యర్థాలను సేకరించాలి. ఈ నిబంధనకు విరుద్ధంగా పనిచేసే స్వచ్ఛ రథ ఆపరేటరుపై జరిమానా విధించడంతో పాటు, ప్రభుత్వం Memo No.3033427, తేదీ: 15.12.2025 ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి.

7. **Bulk Waste Generators (BWGs):**

SWM రూల్స్, 2026 - Rule 3(1)(i) ప్రకారం బల్క్ వేస్ట్ జనరేటర్లు (BWGs) అంటే గ్రామ పంచాయతీ పరిధిలో క్రింది ప్రమాణాలలో కనీసం ఒకదాన్ని కలిగి ఉన్న సంస్థలు/యూనిట్లు:

i. 20,000 చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణం గల భవనాలు లేదా
ii. రోజుకు 40,000 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ నీటిని వినియోగించే సంస్థలు లేదా
iii. రోజుకు 100 కిలోలు లేదా అంతకంటే ఎక్కువ ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసే సంస్థలు.

ఈ కార్యాలయ సర్క్యులర్ Memo నెంబర్ 1513757/CPR&RD/SWM/2026 తేదీ 06-07-2026 ద్వారా, ప్రత్యేక సూచనలు జారీ చేయబడినవి. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని BWGs ను గుర్తించి, CPCB కేంద్రీకృత పోర్టల్ (https://swm.cpcb.gov.in/register) లో స్వీయ నమోదు (Self-Registration) చేయించాలి. అదేవిధంగా, BWG ల ఘన వ్యర్థాల నిర్వహణ పనితీరును PDO ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.

8. **Single Use Plastics (SUP)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అటవీ, పర్యావరణ, శాస్త్ర & సాంకేతిక శాఖ జారీ చేసిన G.O. Ms. No. 81 ప్రకారం, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ (Single Use Plastic - SUP) వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, వాటి తయారీ, నిల్వ, రవాణా, విక్రయం మరియు వినియోగంపై నిరంతర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు చేపట్టాలి.

9. **SWPC పనితీరులో మెరుగుదల.**

A. ప్రతి 1,000 జనాభాకు కనీసం 3 నాడెప్ తొట్టెలు మరియు 2 వర్మీ కంపోస్ట్ తొట్టెలు ఏర్పాటు చేయాలి. దీనికంటే తక్కువ సౌకర్యాలు ఉన్న SWPCలలో అవసరమైన అదనపు తొట్లను VB G RAM-G పథకం క్రింద జిల్లా కలెక్టర్లు మంజూరు చేసి, నిర్మించవలెను.

B. SWPC నిర్మాణం కోసం ఇంకనూ స్థలం కేటాయించని గ్రామపంచాయతీలలో, గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం తక్షణమే స్థలాన్ని కేటాయించి, షెడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి.

C. SWPC కోసం స్థలం కేటాయించినప్పటికీ ఇంకా షెడ్ల నిర్మాణం చేపట్టని / పూర్తికాని గ్రామ పంచాయతీలలో, VB-G RAM G పథకం క్రింద వెంటనే షెడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టాలి. అప్పటి వరకు కనీస అవసరాలైన నాడెప్ తొట్టెలు మరియు వర్మీ కంపోస్ట్ తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

D. ప్రతి SWPC షెడ్‌లో తీగజాతి మొక్కలను నాటి, షెడ్ పైకి పాకించవలెను (ముఖ్యంగా సముద్రపాల లేదా Cat's Claw మొదలగునవి) . దీని కొరకు స్థానిక నర్సరీలతో సంప్రదించి తగినన్ని మొక్కలను

అందుబాటులోకి తీసుకొని రావలెను.

E. SWPC లో గ్రీన్ గార్డ్‌ను నివాసం ఉంచడం అత్యంత అవసరమైయున్నది. దీనికి తగిన ఏర్పాట్లు అన్ని SWPC లలో తప్పనిసరిగా చేయవలెను.

F. ప్రతి SWPCలో కరెంటు సరఫరా ఏర్పాటు చేయవలెను. వీలుగాని చోట్ల గ్రామ పంచాయతీ నిధులతో కనీసం Solar lights ఏర్పాటు చేయవలెను.

G. ఇంటర్నెట్ సదుపాయము కల్పించి ప్రతి SWPCలో CC కెమెరాలు బిగించి ఉపయోగించవలెను.

H. SWPCకి సరైన రోడ్డు సదుపాయం లేనిచోట **VB-G RAM G** ద్వారా లేదా అందుబాటులోని గ్రామ పంచాయతీ నిధులు మరియు ఇతర నిధుల ద్వారా మరమ్మతులు చేయించవలెను.

10. **చెత్త సేకరణ మరియు దాని రవాణా కొరకు ఉపయోగించే వాహనాలు:**
    - కుటుంబాల నుండి ప్రతి రోజు చెత్త సేకరణ చేయుట కొరకు (తగిన వేగమును అనుసరించి) ప్రధానముగా తోపుడు బండ్లు (push carts) ఉపయోగించవలెను. తోపుడు బండ్లు లేని చోట అందుబాటులో ఉన్న ట్రై సైకిళ్ళ ను ఇందుకోరకు ఉపయోగించవచ్చును.
    - SWPC కేంద్రాలు 2 km కంటే ఎక్కువ దూరం కలిగిన సందర్భాలలోSecondary transportation కొరకు అందుబాటులో ఉన్న రిక్షాలు / ఈ – ఆటోలు / ఆటోలు / ట్రాక్టర్లు మొదలైనవి ఉపయోగించవలెను.
    - ప్రతి కుటుంబం దగ్గర చెత్త సేకరణ (ప్రాధమిక స్థాయి) చేయుటకొరకు రిక్షాలకు బదులు ట్రాక్టర్లను / ఈ – ఆటోలను వినియోగించకూడదు.
    - కొండ ఎగువ ప్రాంతాలలో మరియు సరైన రోడ్డు సదుపాయము లేని ప్రదేశాలలో నిర్మించిన SWPC ల నిర్వహణ కొరకు నెల్లూరు జిల్లాలో అమలులో ఉన్న అనుభవాలను ఉపయోగించి, ఎద్దుల బండిని ఉపయోగించడం ద్వారా, కుటుంబాల నుండి సేకరించిన తడి చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించి SWPCని వినియోగించుకొనవలెను.
    - లోతట్టు ప్రాంతాలలోని SWPC లకు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవలెను.
11. **పారిశుద్ధ్యంపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించవలెను**

**V R K Teja Mylavarapu I.A.S**
**Commissioner, PR&RD**

**అందరు కలెక్టర్లు మరియు జిల్లా మెజిస్ట్రేట్లకు**

**నకలు** అందరు జిల్లా పంచాయతీ అధికారులకు తగు చర్యల నిమిత్తం.
నకలు అందరు ముఖ్య కార్య నిర్వహణాధికారులు, జిల్లా ప్రజా పరిషత్ వారలకు తగు చర్యల నిమిత్తం.
నకలు కమిషనర్, RD వారికి తగు సమాచారం నిమిత్తం.
నకలు మేనేజింగ్ డైరెక్టర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారికి తగు సమాచారం నిమిత్తం.
నకలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారికి సమర్పించడమైనది.
నకలు OSD టు కమిషనర్, PR&RD వారికి.

Digitally signed by
VENKATA RAMAKRISHNA TEJA MYLAVARAPU
Date: 10-07-2026 09:15:55